ఎన్‌జీ కళాశాల పరీక్ష ఫలితాలు విడుదల

ఎన్‌జీ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తున్న ఎంజీయూ సీఓఈ ఉపేందర్‌రెడ్డి, ఎన్జీ ప్రిన్సిపాల్

రామగిరి, జూన్ 25: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మేలో నిర్వహించిన డిగ్రీ 6వ సెమిస్టర్ రెగ్యులర్ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంజీయూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ జి. ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో ఉంచినట్లు కళాశాల పరీక్షల నియంత్రణాధికారి బి.నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సముద్రాల ఉపేందర్, అసిస్టెంట్ కంట్రోలర్స్, అధ్యాపకులు చంద్రశేఖర్, మునీరొద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫలితాలు ఇలా..

– బీఏలో 167మంది హాజరుకాగా 121మంది ఉత్తీర్ణులు కాగా 72 శాతంగా నమోదైంది. బీకాంలో 220 మందికి 146 మంది పాసై 66 శాతం ఉత్తీర్ణత, బీబీఏలో 40 మందికి 35 మంది పాసై 88శాతం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 241మంది పరీక్షకు హాజరుకాగా 69శాతం, బీఎస్సీ లైఫ్‌సైన్స్‌లో 250 మందికి 192 మంది ఉత్తీర్ణత సాధించగా 77శాతం ఫలితాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సమస్యలపై ఐద్వా సర్వే

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సర్వే చేస్తున్న ఐద్వా సభ్యులు

రామగిరి, జూన్ 25 : నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని మతాశిశు సంరక్షణ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మతాశిశు సంరక్షణ కేంద్రంలో డాక్టర్ల, సిబ్బంది కొరత ఉందన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఓపీ సేవలు పెంచాలని డిమాండ్ చేశారు. తల్లి పిల్లలకు కిట్స్ ఇవ్వడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఆస్పత్రి అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనూరాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని, కనుకుంట్ల ఉమారాణి పాల్గొన్నారు.

కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, జూన్ 25 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాలపై అధికారులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు మాట్లాడుతూ జాతీయ నాగరిక, సురక్ష సంహిత, భారతీయ న్యాయ సంహత, భారతీయ సాక్ష్యదినియం చట్టాలపై వివరించారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ సన్ని అబ్రహం, సూపరింటిండెంట్ చలపతి, ఏపీఓ కడెం రామ్మోహన్, ఏపీఎం సైదులు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేసీ సీసీలు, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

చెరువు శిఖం కబ్జా చేసిన వారిని శిక్షించాలి

- **చెరువు వద్ద కామేపల్లి గ్రామస్తుల ఆందోళన**

చెరువులో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

వేములపల్లి, జూన్ 25: కామేపల్లి చెరువు శిఖాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు, మత్స్యకారులు చెరువు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెరువు విస్తీర్ణం సుమారు 180 ఎకరాలు ఉండగా పలువురు కబ్జా చేయడంతో ప్రస్తుతం వంద ఎకరాలు కూడా లేదన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువు ఎండిపోవడంతో అక్రమార్కులు శిఖం భూములను కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి కబ్జా చెర నుంచి చెరువు భూమిని కాపాడాలని, చెరువుకు హద్దులు నిర్ణయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- **జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి**

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న జడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి

నాంపల్లి, జూన్ 25 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీటీసీ వెలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తాగు నీటి నల్లాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ కనబర్చిన ఐదుగురు విద్యార్థులకు రూ.5వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో స్టేజీ, వంట గది, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణలో సీసీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, నాయకులు పెద్దిరెడ్డి రాజు, జగన్మోహన్ రెడ్డి, వీరమల్ల శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినవి

సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, S/o.నారాయణరెడ్డి, గ్రా॥పగిడిమర్రి, మం॥కనగల్, జి॥నల్లగొండకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.2462/2010 గలది తేది:20.06.2024 రోజున మా గ్రా॥ పగిడిమర్రి నుండి కనగల్‌కు బైక్‌పై వస్తుండగా పోయినది దొరికినవారు తెలుపగలరు. సంప్ర॥9949314159.

NLG-

NAME CHANGE

I, INJAMOORI SHIVAJI S/O. VINJAMOORI LAKSHMAIAH (OLD NAME) R/o. H.No.6-6-136/305, SAI POOJA RESIDENCY, RAVINDRA NAGAR COLONY, NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. 508001, I HAVE CHANGED MY NAME AS **VINJAMURI SHIVAJI S/o. VINJAMURI LAXMAIAH (NEW NAME)**

SSC ఒరిజినల్ మెమో పోయినవి

కుడుక అప్పాసి వైష్ణవి అను నా SSC ఒరిజినల్ మెమో దొండపాడు నుంచి చింతలపాలెం మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పోయినది. అట్టిSSC (రూల్ నెం.2230103702) దొరికినవారు సంప్రదించగలరు సెల్:9989126060.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ దయచేసి బాధ్యతతో, గ్రా॥ పట్టణ, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
మిర్యాలగూడ : 9182777059

ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే చర్యలు

- **జిల్లాలో 'మన ఇసుక వాహనం' ద్వారానే ఇసుక రవాణా**
- **జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి, జూన్ 25 : జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ ఇతర శాఖల అధికారులతో ఇసుక, ఒండ్రు మట్టి, మొరం అక్రమ రవాణా, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణా చేస్తున్నట్లు అనేక ఫిర్యాదు వస్తున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్‌తో పాటు ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లతో ఒక కమిటీ, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, డీఎస్పీ, డీపీఓ, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో, మండల స్థాయిలో తాసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల అవసరాలకు ప్రత్యేకంగా మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుక అందించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలోచిన్న, పెద్ద వాగులతో పాటు గుర్తించిన ప్రదేశాలల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణాకు అనుమతిస్తామన్నారు. ప్రజలకు సరిపోయినంతగా ఇసుక దొరికేలా చూస్తామన్నారు. చెరువుల నుంచి అక్రమంగా ఒండ్రుమట్టి రవాణాను తక్షణమే నిలిపివేయాలని, లేకపోతే వాహనాలను సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ ఇసుక, ఒండ్రుమట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన తరువాతే తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, ఆర్డీఓలు, తాసీల్దార్లు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు ప్రారంభించాలి

జిల్లాలో వివిధ ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించిన భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో భూసేకరణ, పునరావాస కేంద్రాలపై సమీక్షించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులన్నింటినీ తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఆర్డీఓలు రవి, శ్రీరాములు, శ్రీనివాస్‌రావు, సుబ్రహ్మణ్యం, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

నేడు చిట్యాల మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, జూన్ 25 : ఈ నెల 26న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కొలను సునీత, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతున్నారని, సభ్యులు సకాలంలో రావాలని సూచించారు.

రాముకు జాతీయ సేవారత్న అవార్డు

అవార్డు అందుకుంటున్న రాము

కొండమల్లేపల్లి, జూన్ 25 : మండంలోని కొత్తబాయి గ్రామానికి చెందిన ఏరుకొండ రాముకు జాతీయ సేవారత్న అవార్డు లభించింది. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన వెస్టర్న్ రైటర్స్ రాష్ట్రస్థాయి సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదగా రాము అవార్డు అందుకున్నారు. 10 సంవత్సరాలుగా వైద్య రంగంలో, సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డును అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మరింత ఉత్సహంతో సామాజిక సేవలో పాల్గొంటానన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాలు

తిరుమలగిరి (సాగర్), జూన్ 25 : మండలంలోని కొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రామానికి చెందిన షేక్ హజరత్‌అలీ రూ.15వేల విలువైన నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, మండల నోడల్ అధికారి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ నాగమణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

చిట్యాల, జూన్ 25 : ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ ఎదుట అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పిల్లలకు సైతం ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుకుంటుండడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించటంతోపాటు ఆటపాటలు చదువు నేర్పించడం వల్ల వారు మానసికంగా శారీకంగా అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, లలిత, అలివేలు, మంగ, జానకమ్మ, పరమేశ్వరి, అండాలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు : తాసీల్దార్, ఎస్ఐ

మునుగోడు, జూన్ 25 : ట్రాక్టర్ల యజమానులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ నరేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలంలోని ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లకు మంగళవారం మండల కేంద్రంలో పోలీసు, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా బుక్ అయిన ఇసుకను మాత్రమే తరలించాలని సూచించారు. ప్రతి వాహనానికి నంబర్‌ప్లేట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.పూజ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ, జూన్ 25: ఐబీఈఎల్ 33 కేవీ లైన్‌కు మరమ్మతులు చేపడుతున్నందున బుధవారం మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు వెంకటాద్రిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న వెంకటాద్రిపాలెం, నందిపాడు, రవీంద్రనగర్‌తోపాటు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు ఏడీఈ కోడిరెక్క రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



జిల్లా కేంద్రలో ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

సమస్యలు పరిష్కరించే వరకూ ఆందోళన

- **రెండోరోజూ జూనియర్ డాక్టర్ల సమ్మె**

నీలగిరి, జూన్ 25 : నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ల సమ్మె రెండో రోజూ కొనసాగింది. మంగళవారం వారు విధులను బహిష్కరించి సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. మెడికల్ కళాశాల ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టి సుమారు మూడు గంటలపాటు నినాదాలు చేశారు. దాంతో ఆస్పత్రిలో నాన్ ఎమర్జెన్సీ సేవలను నిలిపి వేయడంతో సాధారణ రోగులు ఇబ్బందులు పడ్డారు. సీజనల్ వ్యాధులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వచ్చే రోగులతో ప్రభుత్వ దవాఖాన కిక్కిరిపోయింది. చాలా వరకు నల్లగొండ మెడికల్ కళాశాలలో ఓపీలను జూడాలే నిర్వహిస్తుండడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓపీలను ప్రభుత్వ డాక్టర్ల చేత నిర్వహించినప్పటికీ పెద్ద సంఖ్యలో రోగులు ఉండడం వల్ల వారు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఒక వైపు ఓపీ విధులు, మరో వైపు వార్డుల పర్యవేక్షణతో ప్రభుత్వ డాక్టర్లు సతమతమయ్యారు. కేవలం ఎమర్జెన్సీ సేవలను అందించారు. ఎమర్జెన్సీ సేవలు నిర్వహిస్తున్న జూడాలు, పరీక్షల్లో ఉన్న జూడాలు మినహాయించి మిగిలిన సుమారు మూడు వందల మందికి పైగా డాక్టర్లు ఆందోళనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల నాయకులు మాట్లాడుతూ గ్రీన్ ఛానల్‌లో జూనియర్ డాక్టర్లకు (హౌస్ సర్జన్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సీనియర్ రెసిడెంట్) స్టైఫండ్‌ను సకాలంలో ఇవ్వకపోడం వల్ల ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూనియర్ డాక్టర్లందరికీ ప్రతినెలా 10వ తేదీలోపు స్టైఫండ్‌ను జమ చేస్తేనే వైద్య సేవలు అందిస్తామని, అప్పటివరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. డిసెంబర్ నుంచి ప్రభుత్వానికి తమ గోడు వెల్లబోసుకుంటున్నామని సమ్మె నోటీసులు ఇచ్చినా స్పందన లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే అబ్దుల్‌సమద్, గగన్ పెరుమాండ్ల, ఉపాధ్యక్షులు రుత్విక్, సత్యసాయి కృష్ణ, రేవంత్, జాహ్నవి, జాయింట్ సెక్రటరీలు బాలు, వేమిరెడ్డి, షేక్ షాబాజ్, హరీశ్, దీపిక, కోశాధికారి ఇంద్రాణి పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

హాలియా : వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న ఎస్ఐ సతీశ్‌రెడ్డి

త్రిపురారం, జూన్ 25: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ కె.వీరశేఖర్ అన్నారు. మంగళవారం ప్రపంచ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కంపాసాగర్ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రవినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

హాలియా : అంతర్జాతీయ డ్రగ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా మంగళవారం హాలియాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్య పాఠశాలలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీశ్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

శివాజీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), జూన్ 25 : దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుకుడాల శివాజీ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మంగళవారం అతడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, నాయకులు రమావత్ తులసీరాం, పగిడిమర్రి నాగరాజు, జమీర్ ఉన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- **ఎంపీపీ దూదిపాల రేఖ**

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దూదిపాల రేఖ

కొండమల్లేపల్లి, జూన్ 25 : అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇరిగేషన్, విద్య, వైద్యం, వ్యవసాయంపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రస్తుతం వానకాలం సీజన్‌లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందరికీ అందేలా చూడాలన్నారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పస్నూరి సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రాంరెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యార్థులకు ఉత్తమ బోధన అందేలా చర్యలు

- **ఎమ్మెల్యే వేముల వీరేశం**

నకిరేకల్, జూన్ 25 : ఉద్దీపన పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులను నియమించి పిల్లలకు ఉత్తమ బోధన అందేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థుల తల్లిదండ్రులకు హామీఇచ్చారు. పట్టణంలోని ఉద్దీపన పాఠశాలలో జరుగుతున్న అడ్మిషన్ల ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందరికీ అడ్మిషన్లు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, గాదగోని కొండయ్య, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

చిట్యాల : పాల సంఘం పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పాల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వరకాంతం నరేందర్‌రెడ్డి, డైరెక్లర్లు జిట్ట రవి, చిర్రబోయిన యాదయ్య, రెముడాల అనంద్, యాస దేవేందరమ్మ, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, జిట్ట యాదయ్య, చిర్రబోయిన రమేశ్, పెద్దగోని ముత్యాలు, మాండ్ర గణేశ్‌లను బుధవారం నకిరేకల్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎద్దులపురి కృష్ణ, జడల చినమల్లయ్య, బొబ్బలి రాంరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- **మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

కేతేపల్లి, జూన్ 25 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూడపురి ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ బీమా ద్వారా అతడి కుటుంబానికి మంజూరైన రూ.2 లక్షల చెక్కును మంగళవారం మాజీ ఎమ్మెల్యే మండల కేంద్రంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాదబీమా సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన భీమనపల్లి వెంకన్న భార్య మృతి చెందగా చిరుమర్తి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నాయకులు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కొండా సైదులుగౌడ్, వెంకటేశ్, సైదులుయాదవ్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ

- **ఉత్తర్వులు జారీచేసిన డీఈఓ భిక్షపతి**

జర్నలిస్టు నాయకులకు ఉత్తర్వులు అందిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, జూన్ 25: జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం డీఈఓ భిక్షపతి ఉత్తర్వులు జారీచేశారు. ఉత్తర్వులను టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణరెడ్డి, జిల్లా ప్రెస్